
Visit us @ http://epaper.suryaa.com



సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

ఆదివారం, 30 జూన్ 2024
పేజీలు : 06

# బాన్సువాడ లో కాంగ్రెస్ వర్గ పోరు

## కాంగ్రెస్ లో మూడు ముక్కలాట...










♦ ఎటు తేల్చుకోలేని కార్యకర్తలు. అయోమయంలో క్యాడర్...... ♦ పోచారానికి వ్యతిరేకంగా బాన్సువాడ సమావేశాల్లో ఆగ్రహం ♦ ముఖ్య నేతలతో హైదరాబాదులో కీలక సమావేశం

♦ ఇసుక వ్యాపారం కొడుకు కోసమే పార్టీలో చేరాడని విమర్శలు ♦ కాంగ్రెస్ లో ముదురుతున్న పోచారం చేరిక వివాదం ♦ ఏనుగు రవీందర్ రెడ్డి అలక

♦ క్రియాశీల రాజకీయాల్లో 45 ఏళ్ల ప్రస్థానం. ♦ పోచారం శ్రీనివాస్ రెడ్డి అనేక మంత్రి పదవులు చేపట్టి ఆయన వన్నె తెచ్చారు. ♦ పదునైన మాటలు, రాజకీయ వ్యూహాలు పోచారం రాజకీయ జీవితాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాయి. ♦ ఎన్ని ఆటుపోట్లు వచ్చినా ఎదుర్కొని నిలబడే నిబద్ధత గల పోచారం అమానుషయంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయాల్లో సంచలనం. ♦ రాజకీయ చదరంగంలో పోచారం తీసుకున్న నిర్ణయం పట్ల మిశ్రమ అభిప్రాయాలు. ♦ పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి ఆహ్వానించడం వల్లనే గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారని కొందరు మాట్లాడుతున్నారు.

♦ కానీ ఒకవైపు కుమారుడు భాస్కర్ రెడ్డి రాజకీయ భవిష్యత్ కోసం తండ్రిగా త్యాగం చేశాడని చర్చలు జరుగుతున్నాయి.

♦ గులాబీ పార్టీలో ఎదురులేని లీడర్ గా కేసీఆర్ కు అత్యంత సన్నితుడుగా ఉన్న పోచారం హస్తం గుడికి వెళ్లడం గులాబీ పార్టీకి పెద్ద నష్టమే.

2



# మంజీరా..

# మీ జాగిరా...?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

- బీర్కూర్ క్వారీ. పెద్ద ఇసుక సముద్రం.
- పరిమితికి మించి తవ్వకాలు.
- ఇప్పటికే ఇసుక తవ్వకాల గుంతలో పడి పలువురు మృతి.
- ఇంకెన్ని ప్రాణాలు మంజీరాలో కలవాలి..?
- ప్రకృతి తల్లి ఎంత ఏడ్చినా పట్టించుకోని ఇసుకాసురులు...
- విచ్చలవిడిగా ఇసుక తవ్వకాలు
- జీరో బిల్ తో వందల లారీలు తరలింపు
- రోడ్లు మొత్తం సత్తేనాస్..

3

- ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్ తో వెళ్తున్న లారీలు.
- ఇంత జరుగుతున్న అధికారుల కళ్లలో ఇసుక పడి కనపడట్లేదా..??
- మైనింగ్ శాఖకు ఏమైంది? వీళ్లకు తెలిసే ఇదంతా జరుగుతుందా?
- కొత్త కలెక్టర్ గారు. మీరైనా స్పందించండి..!! చుట్టూ పక్కల ఉన్న రైతుల ఆందోళన.

# బాన్సువాడ లో కాంగ్రెస్ వర్గ పోరు

( మొదటి పేజీ తరువాయి )

**కాంగ్రెస్ లో మూడు ముక్కలాట**
**ఎటు తేల్చుకోలేని కార్యకర్తలు. అయోమయంలో క్యాడర్..**
**పోచారానికి వ్యతిరేకంగా బాన్సువాడ సమావేశాల్లో ఆగ్రహం**
**కాంగ్రెస్ లో ముదురుతున్న పోచారం చేరిక వివాదం**
**ఏనుగు రవీందర్ రెడ్డి అలక**



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో
జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

క్రియాశీలక రాజకీయాల్లో 45 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పోచారం శ్రీనివాస్ రెడ్డి అనేక మంత్రి పదవులు చేపట్టి వన్నె తెచ్చారు. పోచారం రాజకీయ జీవితాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాయి. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా నిలబడి నిబద్ధత గల పోచారం కాంగ్రెస్ పార్టీలో చేరడం రాజకీయాల్లో సంచలనం రేపింది. రాజకీయ చదరంగంలో పోచారం తీసుకున్న నిర్ణయం పట్ల మిశ్రమ అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ మారకుండా హుందాగా ఉండాల్సిందని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి నివాసానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా వెళ్లి ఆహ్వానించడం వల్లనే గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పారని మాట్లాడుతున్నారు. మరో వైపు కుమారుడు భాస్కర్ రెడ్డి రాజకీయ భవిష్యత్ కోసం తండ్రిగా తన త్యాగం చేశాడని చర్చలు జరుగుతున్నాయి. గులాబీ పార్టీలో ఎదురులేని లీడర్ గా కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడుగా ఉన్న పోచారం హస్తం గుడికి వెళ్లడం గులాబీ పార్టీకి పెద్ద నష్టమే. అంతే స్థాయిలో పోచారం కు సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏదో మచ్చగా మిగిలిపోతుందని అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్ర పార్టీ టిడిపిని వీడిన పోచారం, ఉద్యమకారుడిగా గుర్తింపు పొందారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారని అప్పట్లో పోచారంపై ప్రశంసలు వర్షం కురిపించారు. అదే సమయంలో ఉద్యమానికి పోచారం ఊపు తెచ్చారు. అయితే ప్రస్తుత రాజకీయాలు ఏవగింపుగా మారాయి ఏ నేత ఎప్పుడూ, ఏ పార్టీలో ఉన్నాడో ఎప్పుడు పార్టీ మారతాడు అర్థం కాని పరిస్థితి. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాల్లో కొంత నిబద్ధత కలిగిన నేతగా పేరు ఉన్న పోచారం తీసుకున్న నిర్ణయం రాజకీయ విశ్లేషకుల నుంచి విమర్శలు ఎదురయ్యాయి. అయితే పోచారం లాంటి లీడర్ కు ఎదురైతే అవకాశం లేకపోలేదు. పోచారం కాంగ్రెస్ లో చేరిన నాటి నుంచి ఉమ్మడి జిల్లాలో గుసగుసలు మొదలయ్యాయి. పోచారం ను కాంగ్రెస్ లో చేర్చుకోవడం పట్ల కాంగ్రెస్ సీనియర్ నేతలు ఏమాత్రం జీర్ణించుకోవడం లేదు. లోలోపల కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమంటున్నారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కాంగ్రెస్ పార్టీలో చేరికపై జగిత్యాల కాంగ్రెస్ లో అగ్గి రాజేసింది. తనకు కనీసం సమాచారం లేకుండా గులాబీ ఎమ్మెల్యేను పార్టీలో ఎలా చేర్చుకుంటారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఒక దశలో పార్టీకి రాజీనామా చేసి రాజకీయాలను తప్పుకుందామని నిర్ణయం తీసుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు రంగ ప్రవేశంతో తాత్కాలికంగా సద్దుమణిగిన జీవన్ రెడ్డితో మాత్రం కోపం తగ్గలేదు. అలాగే పోచారం చేరికతో కాంగ్రెస్ శ్రేణులు నివురుగప్పిన నిప్పులా ఉన్నారు. పోచారం కు వ్యతిరేకంగా సమావేశాలు, పోచారం శ్రీనివాస్ రెడ్డి రాక కొందరికి ఏమాత్రం



ఇష్టం లేదు. పదేళ్లు బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలపై పోచారం ఉక్కు పాదం మోపిన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు పోచారం కాంగ్రెస్లోకి రావడం అంటే మాపైన ఆధిపత్యం చేయడానికి అని సమావేశాల్లో మాట్లాడుతున్నారు. ఇటీవల బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలు తో పాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పోచారం కు వ్యతిరేకంగా సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో కాంగ్రెస్ కార్యకర్తలు బహటంగానే పోచారంపై ఘాటైన విమర్శలు చేశారు. ఇసుక దందా, క్రషర్ మిషన్ల కోసం పోచారం కాంగ్రెస్ లో చేరారని ఆరోపణలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లో పోచారంతో కలిసి కాంగ్రెస్లో నడవబోమని ఘాటుగా మాట్లాడిన వీడియోలు సామాజిక మాధ్యమాలలో చెక్కర్లు కొడుతున్నాయి .దీనికి తోడు తనయుడు పోచారం భాస్కర్ రెడ్డి కోసం కాంగ్రెస్ పార్టీలోకి చేరాడని, ఎప్పుడు అధికారం పోచారం కుటుంబానికేనా అని ప్రశ్నించారు. ఇలా పోచారానికి వ్యతిరేకంగా గొంతులు గొంతుకలు ఎక్కుతున్నారు. అక్రమ కార్యకలాపాలకు అడ్డు లేకుండా ఉన్నందుకు పోచారం కాంగ్రెస్ పార్టీలో చేరారని కార్యకర్తలు భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కష్టాల్లో జెండా మోసిన వారిని కాదని, అధికారం ఎటు ఉంటే అటు తిరిగేవాళ్లను పార్టీలో ఎలా చేర్చుకుంటారు అని కార్యకర్తలు గట్టిగానే అందిష్టానానికి వార్నింగ్ ఇస్తున్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకపక్ష నిర్ణయం పై గుస్సా**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు వివాదాస్పదం అవుతున్నాయి. పార్టీలో చేర్చుకునే ముందు జిల్లా ముఖ్య నేతలకు కనీస సమాచారం అందివలసి ఉంటుంది. కానీ ప్రాంతీయ పార్టీల మాదిరిగా ఏకపక్ష నిర్ణయాలతో రేవంత్ రెడ్డి అనవసర వివాదాలకు తెరలేపుతూ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరిక జరిగి మీడియాలో వచ్చేవరకు, జిల్లాకు చెందిన కీలక నేతలకు సుదర్శన్ రెడ్డి కి కూడా కనీస సమాచారం లేదు .ఈ పరిణామం జిల్లా కాంగ్రెస్ కీలక నేతలను తీవ్రంగా కలిచి వేసింది. రేవంత్ రెడ్డికి ఎదురు చెప్పలేకపోయారు. కానీ ఉమ్మడి జిల్లాకు చెందిన కీలక నేతలు పోచారం చేరిక తో గరం మీద ఉన్నారు. హైదరాబాదులో జిల్లాకు చెందిన ఒక పెద్దాయన ఇంట్లో జిల్లా కాంగ్రెస్ నేతలు సమావేశమైనట్లు తెలిసింది. పోచారం శ్రీనివాస్ రెడ్డికి సహాయం నిరాకరణ చేయాలని, పట్టించుకోవద్దని మాట్లాడినట్లు తెలిసింది. అట్లాగే పోచారం శ్రీనివాస్ రెడ్డిని నిజామాబాద్ జిల్లాలో కనీసం అడుగుపెట్టనీయద్దని మాట్లాడుకున్నట్లు తెలిసింది. జిల్లాకు చెందిన నాయకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇప్పుడే ఆందోళనలు చేపట్టకుండా సమయం వచ్చినప్పుడు స్పందిద్దామని లీడర్లు సర్ది చెప్పినట్లు తెలిసింది. కామారెడ్డికి చెందిన కీలక నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. పోచారంపై గట్టిగానే మండి పడుతున్నారు. చేరికల వ్యవహారంలో రేవంత్ ఏకపక్ష నిర్ణయాలు పార్టీకి నష్టం కలిగించేవి అంశం కాగా చేరిక వివాదం ముదురుతుంది. ఏమైనా పోచారం శ్రీనివాస్ రెడ్డి చేరిక ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్లో ముసలం పుట్టించింది. ఈ రాజకీయ వర్గ పోరు చల్లారుతుందా లేక మంటలేస్తుందా అనేది రేవంత్ నిర్ణయం పై ఆధారపడి ఉంటుంది.

## వర్షాలు కురవాలని
## షిరిడి ఆలయంలో ప్రత్యేక పూజలు..

బిక్కనూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

గత నెల రోజులుగా రైతులు వర్షాల కోసం ఎదురుచూపులు చూస్తున్నారని, వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు, మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి కుటుంబ సభ్యులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షిరిడి సాయిబాబా కరుణ కటాక్షంతో వర్షాలు సమృద్ధిగా కురువాలని మొక్కుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నర్సారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిపోస్టర్
## మేకింగ్ పోటీలలో ప్రథమ బహుమతి

సదాశివనగర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

సదాశివనగర్ మండల కేంద్రంలో గల ఆదర్శ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఏ. సంజన జిల్లా స్థాయి పోస్టర్ మేకింగ్ పోటీలలో ప్రథమ బహుమతి సాధించినట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా శనివారం రోజున జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించినట్లు తెలిపారు. ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థిని అధ్యాపకులు అభినందించారు.




## డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు
## వెబ్ ఆప్షన్లు ఎంచుకోవాలి: ప్రిన్సిపల్

కామారెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కోసం వెబ్ ఆప్షన్లు చేసుకోవాలని ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. బీఏ, బీకాం, బీబీఏ, ఫారెస్ట్రీ, ఫిషరీస్, బీజెడ్సీ, ఎంపీసీ, కంప్యూటర్స్, హానర్స్ కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దోస్త్ మూడో దఫాలో జులై 3 వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## చట్టాలపై ప్రతి విద్యార్థిని అవగాహన కలిగి ఉండాలి.

ఎడపల్లి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

చట్టాలపై విద్యార్థినులు అవగాహన కలిగి ఉండాలని బోధన్ జే ఎఫ్ సి ఎం జడ్జి సాయి శివ అన్నారు. నిజామాబాద్ జిల్లా ఎడపల్లి గ్రామ శివారులో గల బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు శనివారం నాడు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు మనోధైర్యంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. లక్ష్యం ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు.ప్రతి విద్యార్థి రాజ్యాంగాన్ని చదవాలని సూచించారు.విద్యార్థులు సామాజిక బాధ్యతను తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్,రూరల్ సీఐ నరేష్, ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ సుహాసిని రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



## అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం.

ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్

ఎల్లారెడ్డి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ 2, పొలిటికల్ సైన్స్ 1 సబ్జెక్ట్ లలో తాత్కాలిక పద్ధతిన పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ., ఆయా సబ్జెక్ట్ లలో 55% మార్కులతో పాటు పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉండాలని ఆయన తెలిపారు. పీహెచ్డీ, నెట్ సెట్ లో బోధన అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఆసక్తి గల అభ్యర్థులు వచ్చే నెల ఒకటవ తేదీన సాయంత్రం 4.30 లోపు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డి లో దరఖాస్తులను ఇవ్వగలరని కోరారు. తేది 03 నాడు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎల్లారెడ్డి నందు ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు.

## దారి చూపండి మహాప్రభో....

- తలకిందులైన సూచిక బోర్డు
- ఆగమవుతున్న ప్రయాణికులు

సదాశివనగర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సూచిక బోర్డు తలకిందులైంది. దానిని చూచి ప్రయాణికులు ఆగమవుతున్నారు. సూచిక బోర్డు తలకిందులుగా మారడంతో అక్కడ ఉన్న హోటల్ లో సమీప దుకాణ యజమానులను రూట్లను అడుగు తున్నారు. ఆ సూచిక బోర్డు ను పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా సూచిక బోర్డును సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.





# మంజీరా... మీ జాగీరా...?

( మొదటి పేజీ తరువాయి )

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

రోజు రోజుకి ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గంలోని బీర్కూర్, హాస్గుల్ మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు యదేచ్ఛకంగా జరుగుతున్నాయి. మంజీరా తల్లి ఎంత రోదిస్తున్న, గర్భం చీల్చి ఇసుకను తవ్వి అక్రమంగా పక్కదారి పట్టిస్తున్నారు. ఒకటో, రెండో వే బిల్ ఇచ్చి, వందల సంఖ్యలో జీరో లో పంపిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ప్రభుత్వ ఆదాయం గండికోట్టడానికి ప్రభుత్వ అదికారులే సహాయం చేయడంతో ఎం చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పది ఫీట్ల వరకే ఇసుకను తవ్వి, ఒక జేసీబీ తో కేవలం 30 లారీలకే డి డి లు ఇచ్చి ఇసుక రవాణా చేయాలి. కానీ క్వారీ నిర్వాహకులు నిబంధనలను మంజీరా లోనే తొక్కేసి 5, 6 జెసీబీ లతో 40 నుండి 50 ఫీట్ల వరకు తవ్వుతూ, రాత్రి పగలు అని తేడా లేకుండా వందల సంఖ్యలో పెద్ద పెద్ద లారీలలో తరలిస్తున్నారు. ఇలా ఇష్టారీతినా తవ్వకాలు జరపడం వలన భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి. అలాగే పరిమితి కి మించి తవ్వకం జరపడం వలన ఆ లోతులో పడి అనేక మంది అమాయకులు చనిపోయారు. ఇదంతా జరుగుతున్న పోయేది మా ప్రాణాలు కావు కదా అన్నట్టు క్వారీ నిర్వాహకులు వ్యవహారిస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలు, భారీ వాహనాల ఓవర్ స్పీడ్ విషయంమై పలుమార్లు మంజీరా పరివాహక ప్రాంత రైతులు నిర్వాహకులకు ప్రశ్నిస్తే వారి పైనే దౌర్జన్యం చేస్తూ, కేసులు పెడుతున్నారు. ఎన్నిసార్లు పై అధికారులకు ఫిర్యాదు చేసిన ఒకటి, రెండు రోజులు క్వారీ మూసి వేసి, తర్వాత మళ్ళీ జీరో దందా మొదలు పెట్టడం శర మామూలు అయిపోయింది. ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించక పోవడంతో చేసేదేమి లేక రైతులు సైతం ఉరుకునే పరిస్థితి అయింది.

### అధికారులకు తెలుసా? లేక తెలిసే మౌనం పాటిస్తున్నారా?

మంజీరా పరివాహక ప్రాంతాల్లో వందల కొద్దీ లారీలు రయ్ రయ్ అని పోతుంటే, అన్యం పుణ్యం తెలియని చిన్న పిల్లవాడు సైతం అది ఇసుక తరలిస్తున్న లారీ అని తెలిగ్గా చెప్పేస్తున్నాడు. కాని మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ అధికారులకు మాత్రం కనపడటం లేదంటే అది ఆలోచించే విషయం. అధిక లోడుతో భారీ భారీ వాహనాల్లో ఇసుక నింపుకొని, ఓవర్ స్పీడ్ తో పోలీసుల ముందు నుండే తరలిస్తున్నారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తే ఆపి మరి లైసెన్స్, హెల్మెట్, ఓవర్ స్పీడ్ అని జరిమానాలు విధిస్తున్నారు. కానీ అక్రమంగా ఇసుక తోడుతూ, ఇది నా రోడ్ అన్నట్టు నడి రోడ్డుపై ఓవర్ స్పీడ్ తో పోలీసుల ముందు నుండే వెళ్తే, అపి అడిగే నాదుడే లేకుండా పోయింది. ఇలా భారీ వాహనాలు రోజు వందల సంఖ్యలో వెళ్లడం వలన రోడ్లు మొత్తం సత్తేనాస్ అవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అక్రమంగా ఇసుక పక్క జిల్లాలకు, రాష్ట్రాలకు తరలిపోకుండా చెక్ పోస్టు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు.

### కలెక్టర్ గారు.. మీరైనా చర్యలు తీసుకోండి.

జిల్లాలో మైనింగ్ అధికారుల కళ్ళు మూసుకొనిపోయాయని, విచ్చలవిడిగా ఇసుక అక్రమంగా తరలిస్తున్న చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని, ఇంతకుముందు ఎన్నో సార్లు కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన రెండు మూడు రోజులు బంధు పెట్టి మళ్ళీ మొదలు పెట్టేవారని, కొత్త కలెక్టర్ గారు ఇప్పటికైనా ఈ ఇసుక క్వారీలను శాశ్వతంగా మూసివేసి ప్రకృతిని, తెలంగాణ సంపదని నాశనం కాకుండా చూడాలని మంజీరా పరివాహక ప్రజలు, రైతులు కోరుతున్నారు.

## అస్తి తాగధాల్లో తండ్రి చేతి లో కొడుకు మృతి.



ఎల్లారెడ్డి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండలంలోని గండి మాసాని పెట్ గ్రామంలో ఆస్తితగాదాల్లో కొడుకు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆస్తి పంపకాల్లో తరుచూ తండ్రి కొడుకుల మధ్య ఘర్షణ జరిగినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో శుక్రవారం రాత్రి తండ్రి కొడిపాక వెంకటేశం (58), కొడుకు కొడిపాక సాయిలు (40) పై దాడి చెయ్యగా కొడుకు సాయిలు అక్కడికక్కడే మృతి చెందగా మృతిడీ పై అనుమానం రాకుండా కాలువలో కాలు జారి పడినట్లు చిత్రీకరించాడానికి ప్రయత్నించిగా, ఇంటికేదురుగా వున్న కాలువ లోకి గుంజు కొని వచ్చి పడేయడం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్, యస్ ఐ బొజ్జ మహేష్ ఘటన స్థలం వద్దకు చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడి భార్య కొడిపాక అనసూయ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్ట్ మాస్టమ్ కొరకు ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

### డాగ్ స్క్వాడ్ ను రప్పించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్.

కొడిపాక సాయిలు హత్య మిస్టరీని చేదించడానికి డాగ్ స్వాడ్ రప్పించి, హత్య జరిగిన ప్రాంతం ను డాగ్ స్వా డ్ తో ప్రదేశం లో గాలించారు. ఏ చిన్న క్లు దొరికిన వదిలేది లేదని పోలీసులతో డాగ్ సక్వాడ్ ఎక్కడెక్కడ తిరిగితే వెనకే పోలీసులు తిరిగారు హంతకుడిని పట్టుకుంటామని సి ఐ రవీందర్ నాయక్ తెలిపారు.

# డి. శ్రీనివాస్ ఇక లేరు.



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో
జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు ధర్మపురి శ్రీనివాస్ కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున హైదరాబాద్లోని తన నివాసంలో గుండెపోటు రాగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలిస్తుండగానే మృతి చెందినట్లు తెలిసింది. ధర్మపురి శ్రీనివాస్ (75) గత కొంతకాలంగా అనారోగ్యంతో రాజకీయాలకు దూరంగా ఉన్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో రాష్ట్రంలో సీనియర్ రాజకీయవేత్తగా ధర్మపురి శ్రీనివాస్కు పేరు ఉంది. కాంగ్రెస్ దిగ్గజాలలో ధర్మపురి శ్రీనివాస్ ఒక్కరు. నిజామాబాద్ జిల్లా వేల్పూర్లో 1948 సెప్టెంబర్ 27న జన్మించిన ధర్మపురి శ్రీనివాస్ ఎన్ఎస్యూఐ కార్యకర్తగా చేరి దానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేశారు. ఆర్బీఐలో ఉద్యోగం చేస్తుండగా దివంగత ప్రధాని ఇందిరా గాంధీ పిలుపుమేరకు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేందుకు ఉద్యోగానికి రాజీనామా చేశారు. దివంగత నేత అర్గుల్ శిష్యుడిగా నిజామాబాద్ రాజకీయాల్లో ధర్మపురి శ్రీనివాస్ చక్రం తిప్పారు.

## రాజకీయ ప్రస్థానం

ఉమ్మడి రాష్ట్రంలో నిజామాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. 1989, 1999, 2004 నిజామాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాష్ట్ర మంత్రిగా మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డిల క్యాబినెట్లలో పనిచేశారు. 1989 నుంచి 1994 వరకు గ్రామీణాభివృద్ధి, ఐ అండ్ పీఆర్ మంత్రిగా డీఎస్ పనిచేశారు. 2004-2008 వరకు ఉన్నత విద్య, అర్బన్ ల్యాండ్ సీలింగ్ మంత్రిగా డీఎస్ పనిచేశారు. 2004, 2009లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంలో ధర్మపురి శ్రీనివాస్ పీసీసీ చీఫ్ గా, వైయస్ రాజశేఖర్ రెడ్డి జోడీగా కలిసి పనిచేశారు. 2004లో బీఆర్ఎస్ (టీఆర్ఎస్)తో కాంగ్రెస్ పొత్తులో డీఎస్ క్రియాశీలక పాత్ర పోషించారు. 2009లో కాంగ్రెస్ పార్టీ రెండో సారి అధికారంలోకి వచ్చిన ధర్మపురి శ్రీనివాస్ ఓటమి తదానంతరం హెలికాప్టర్ ప్రమాదంలో వైయస్ అకాల మరణం సమయంలో ఎమ్మెల్యేగా లేకపోవడంతో సీఎం పదవి ధర్మపురి శ్రీనివాస్కు తృటిలో జారిపోయింది. సోనియా గాంధీకి వీర విధేయుడిగా డీఎస్కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రణబ్ ముఖర్జీ, తదితర సీనియర్ నేతలతో సన్నిహిత సంబంధాలు కొనసాగించారు. 2013 నుంచి 2015 మధ్య ఎమ్మెల్సీగా డీఎస్ బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం మండలి విపక్ష నేతగా డీఎస్ పనిచేశారు. రెండో సారి ఎమ్మెల్సీగా అవకాశం రాకపోవడంతో డీఎస్ అసంతృప్తికి గురయ్యారు. 2015లో కాంగ్రెస్ రాజీనామా చేసి బీఆర్ఎస్ లో చేరారు.

2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీని వీడి అప్పటి సీఎం కేసీఆర్ పిలుపుమేరకు బీఆర్ఎస్ లో చేరారు. ప్రభుత్వ సలహాదారుగా, రాజ్యసభ సభ్యులుగా పనిచేశారు. ధర్మపురి శ్రీనివాస్కు ఇద్దరు తనయులు. పెద్ద కుమారుడు ధర్మపురి సంజయ్ తండ్రి వెంటే కాంగ్రెస్లో ఉండి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి మేయర్గా పనిచేశారు. రెండవ తనయుడు ధర్మపురి అరవింద్ ప్రస్తుతం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా రెండోసారి ఎన్నికయ్యారు. ధర్మపురి శ్రీనివాస్ పార్థివదేహాన్ని శనివారం సాయంత్రం నిజామాబాద్ కు తరలించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరగగబోయే అంత్యక్రియలకు సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటారని సమాచారం.

## డిఎస్ భౌతిక కాయానికి నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

నిజామాబాద్ జిల్లా సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు ధరంపూరి శ్రీనివాస్ శనివారం ఉదయం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందడం పట్ల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సంతాపం వ్యక్తం చేసారు. స్వర్గీయ డి శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయన పార్థిహ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. డీఎస్ కు తనకు కాంగ్రెస్ పార్టీలో మంచి సంబంధాలు ఉన్నాయని, అధ్యక్షునిగా ఉన్నప్పుడు చేసిన సేవలను కొనియాడారు. ఇద్దరం కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేశామని, ఏలాంటి సమస్యలైనా పరిష్కరించే ధైర్యం ఉన్న డి శ్రీనివాస్ లేకపోవడం చాలా బాధాకరమని సానుభూతి వ్యక్తం చేశారు. ఏదేమైనా ఒక మంచి నాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రైలు కింద పడి మృతి చెందిన గుర్తుతెలియని వ్యక్తి

కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కామారెడ్డి తలమడ్ల రైల్వే స్టేషన్ మధ్యలో శనివారం రోజున మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో గూడ్స్ వచ్చే సమయాన్ని గమనించి, ఆ వ్యక్తి గూడ్స్ రైలు కింద పడి మృతి చెందినట్లు ఎస్సై తావు నాయక్ తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా అతని శరీరం పూర్తిగా డామేజ్ అవడం వలన ఎలాంటి ఆధారాలు లభించలేదని, ఒకవేళ ఎవరైనా తప్పిపోయినచో, ఈ ఫోటోలో గుర్తుపట్టినచో కామారెడ్డి పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ పోలీస్ స్టేషన్లో సంప్రదించగలరని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 9703217723, 8712658614 నెంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.





## 10 ఎకరాల వరకు రైతు భరోసా డబ్బులు అందించాలి

మండలంలో రైతుల అభిప్రాయ సేకరణ పూర్తి.

బిక్కనూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్



పది ఎకరాలలోపు రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే రైతు భరోసా పథకాన్ని అమలు చేసి వెంటనే డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలని మండలంలోని అన్ని గ్రామాల రైతులు తీర్మానం చేశారు. శనివారం రైతు భరోసా పథకం పై రైతుల నుండి సలహాలు సూచనలు తీసుకునేందుకు సికింద్రాబాద్ నుండి వచ్చిన కో-ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్టర్ వెంకట్ రెడ్డి బృంద సభ్యులకు రైతులు వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని బిక్కనూర్, బస్వాపూర్, రామేశ్వర్ పల్లి, తిప్పాపూర్ సింగిల్ విండో సొసైటీ కార్యాలయాల ఆవరణలో ఆయా గ్రామాల రైతులతో ప్రత్యేక బృంద సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కౌలు రైతులకు కూడా రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సహాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్టర్ రమేష్, సొసైటీ చైర్మన్లు గంగాల భూమయ్య, భూమి రెడ్డి, ఏనుగు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు మద్ది చంద్రకాంత్ రెడ్డి, సాయిరెడ్డి,మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు వినోద్, రజిత, సొసైటీ వైస్ చైర్మన్ లు, సొసైటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



# వ్యవసాయ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించాలి

## మేజిస్ట్రేట్-సుధాకర్

కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని రైతు వేదిక భవనము లో జిల్లా న్యాయ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు ఏర్పాటు చేయడం జరిగినది. కామారెడ్డి జిల్లా జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు లకు వ్యవసాయ చట్టాల గురించి వివరించారు. ఈ సందర్భంగా సహ చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం పాల్గొని రైతులకు వివిధ చట్టాల పైన అవగాహన కల్పించారు. అలాగే కామారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్, సీనియర్ న్యాయవాది ఖ్యాతం సిద్ధిరాములు మరియు న్యాయవాది ఆజాద్ లు కూడా వివిధ చట్టాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇట్టి కార్యక్రమంలో రాజంపేట ఎం.ఆర్.ఓ. మరియు పోలీస్ ఎస్.ఐ, అగ్రికల్చర్ అధికారి, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఇతర సీనియర్ నాయకులు రైతులు మహిళలు పాల్గొన్నారు.





# ప్రశాంతంగా ముగిసిన పట్టణ తైబజార్ వేలం పాట

బిక్కనూర్, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్:

మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం పట్టణానికి సంబంధించిన రోజువారి,మరియు వారాంతపు తైబజార్ వేలంపాట ప్రశాంతంగా ముగిసింది. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సమక్షంలో తైబజార్ వేలంపాట నిర్వహించగా పెద్ద ఎత్తున వేలంపాటలో పాల్గొనగా పట్టణానికి చెందిన నంద రాములు రోజువారి తైబజార్ కు నాలుగు లక్షల 5 వేల రూపాయలకు దక్కించుకున్నాడు. అలాగే వారాంతపు తైబజార్ కు నంద సిద్దేష్ 5 లక్షల 70 వేల రూపాయలకు దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వచ్చే మార్చ్ నెల వరకు నూతన తైబజార్ విధానం ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ నిర్దేశించిన వారి వద్దనే రుసుమ్ వసూలు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేయవద్దని తైబజార్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పంచా యతీ కార్యదర్శి మహేష్ గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ తునికి వేణు, గ్రామ పంచాయతీ సీనియర్ అసి స్టెంట్ సిద్ధి రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# డీఎస్ కు నివాళులు అర్పించిన మాజీ శాసనసభ స్పీకర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందడం పట్ల మాజీ శాసనసభ స్పీకర్, మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం స్వర్గీయ శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానూభూతిని తెలిపారు. డిఎస్ కు, తనకు ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. ఒక మంచి నాయకున్ని కోల్పోవడం చాలా బాధకరమని ఆయన అన్నారు.





# భారీగా అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- పట్టుకున్న ట్రాక్టర్ల వివరాల సమాచారం ఇవ్వని స్థానిక పోలీసు మండల అధికారి
- ఓ సోషల్ మీడియా ఛానల్లో వార్త ప్రసారం అవ్వడంతోనే ఆగమేఘాల మీద పట్టుకున్న వైనం
- పదుల సంఖ్యలో పట్టుకున్న ట్రాక్టర్లు ఎన్నింటిని పక్కదారి పట్టిస్తారో నన్న అనుమానం



బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

బిచ్కుంద మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన మంజీరా పరివాహక ప్రాంతాల నుండి అర్ధరాత్రి నుండి మొదలుకొని తెల్లవారు వేకువ జామున ఆపై ఉదయం 10 గంటల వరకు పెద్ద ఎత్తున అక్రమార్కులు ఎలాంటి అనుమతులు పొందకుండానే వ్యవసాయ పనులకు సంబంధించిన ట్రాక్టర్లు రోడ్డు రవాణా పరంగా అనుమతులు పొందని ట్రాలీలా ద్వారా పెద్ద ఎత్తున గురువారం రాత్రి పోలీసుల ముందు నుండి వారి సమక్షంలోనే రోడ్డు దాటిస్తున్న క్రమంలో రోజువారీగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న విషయమై స్థానికంగా సోషల్ మీడియాకు చెందిన ఓ వార్త ఛానల్ ప్రసారమైన వార్త గురువారం రాత్రి 11 గంటల ప్రాంతంలో పలు అధికారిక అనధికారిక సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో ప్రచారం అవ్వడంతో తక్షణమే స్పందించిన స్థానిక పోలీసు అధికారులు ఎక్కడ తమ పరువు పోతోందో అన్న చందంగా దిద్దుబాటు చర్యల్లో భాగంగా దొరికినవి దొరికినట్టు పదుల సంఖ్యలో అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్కు తరలించారు. కానీ ఆపై ఎన్ని ట్రాక్టర్లు పట్టుబడ్డాయి ఎన్ని ట్రాక్టర్ల పై కేసులు నమోదు చేశారు అన్న విషయాన్ని స్థానిక పోలీసులు శుక్రవారం రాత్రి 8 గంటల వరకు గోప్యంగా ఉంచడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారిక వాట్సాప్ గ్రూపు ద్వారా సదరు పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరిన మౌనంగా ఉండడం ఆపై ఎన్ని ట్రాక్టర్లను ఎలాంటి కేసులు లేకుండా పక్కదారి పట్టిస్తారు నన్ను సందేహాలు సైతం ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉంటే సదరు పట్టుబడిన ట్రాక్టర్లలో మండలానికి చెందిన ఓ విలేఖరి ముసుగులో అవతారమెత్తిన వ్యక్తికి చెందిన ట్రాక్టర్ కూడా ఉన్నట్లు తెలిసింది సదరు అక్రమ ఇసుక ట్రాక్టర్ల రవాణా రోజువారి సాగుతున్న రాత్రి వేళల్లో గస్తీకి తిరిగే పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ కనీసం పోలీసు నిఘా వ్యవస్థలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రధాన రహదారుల గుండా ఏర్పరిచిన సీసీ కెమెరాలు సైతం పనిచేయకుండా చేశారా లేదంటే నిర్లక్ష్యం ధోరణిలో నెలవారి మామూళ్ల దందాలు సాగిస్తూ పబ్బం గడుపుకుంటున్నారా అనే అను మానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అంతేకాకుండా సదరు పోలీసు విధి నిర్వహణవ్యవస్థలో భాగంగా గతంలో ప్రజలతో మెరుగైన సత్సంబంధాలను కలిగి పోలీసుల పట్ల ప్రజలకు దురాభిప్రాయం కలగకుండా నాటి ఉమ్మడి జిల్లాల పరిధిలో పనిచేసిన ఎస్పీ సివి ఆనంద్ ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ నేటికీ బిచ్కుంద మండలంలో అన్యాయానికి గురైన బాధితుల కు వర్తించని విధంగా అన్యాయాలకు గురై ఫిర్యాదు ఇచ్చిన బాధితుల పైనే దురుసుతనం గా వ్యవహరిస్తూ ఇచ్చిన ఫిర్యాదులను వెనక్కి తీసుకొని పక్షంలో భయభ్రాంతులకు గురి గురిచేస్తూ నేరారూపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల కు దోస్తీ చేసే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని అవలంబిస్తున్నారన్న అపవాదును సైతం పోలీసు శాఖకు మాయం మచ్చ లా మారింది. సదరు అక్రమ ఇసుక రవాణా పాల్పడుతున్న వాహనాలను నిబంధనల ప్రకారం మైన్స్ అధికారులకు అప్పగించాల్సింది పోయి స్థానిక రెవెన్యూ అధి కారులకు అప్పచెబుతూ అక్రమార్కులకు ఏదో కొంతమేర కంటి తుడుపు చర్యగా పెనాల్టీలను విధిస్తూ చేతులు దులుపుకోవడం ఆపై రోజువారి అర్ధరాత్రుల్లో ఇదే అక్రమ రవాణా కు పాల్పడుతున్న వైనంపై దృష్టి సారించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఇదిలా ఉంటే మండల పరిధిలోని అనుమతిల పేరుతో ఆయా ఇసుక క్వారీల్లో పెద్ద ఎత్తున వే బిల్లులు లేకుండా అధిక లోడుతో పెద్దపెద్ద భారీ వాహనాల్లో ఇసుక తరలింపులు చేపడుతున్న విషయంలోనూ తనిఖీల పేరుతో లారీలను పట్టుకోవడం ఆపై ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే వదిలివేయడం వంటి ఘటనలు మెండుగానే ఉన్నాయి. జిల్లా పోలీసు ఉ న్నతాధికారుల దృష్టి మరల్చే పనిలో భాగంగా అప్పుడప్పుడు ఏదో కొద్ది మొత్తంలో ఒకటికి రెండు అక్రమ ఇసుక ట్రాక్టర్ల పైనే కేసులు నమోదు చేయడం ఆపై మిన్నకుండిపోవడం పై మండల ప్రజల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి స్థానిక మండల పోలీసు అధికారుల వైఖరిపై జిల్లా స్థాయి పోలీసు ఉ న్నతాధికారులు తక్షణమే స్పందించి లోతుగా విచారణ చేసి పోలీసు వ్యవస్థకు అపవాదు రాకుండా దిద్దుబాటు చర్యలు చేపట్టి ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగేలా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయాలు మండల ప్రజల నుండి వ్యక్తమవుతున్నాయి.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డెడ్ బాడీ ఫ్రీజర్ల వితరణ.



ఎడపల్లి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

ఎడపల్లి మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పోలవరపు లక్ష్మి లయన్స్ క్లబ్ గల గ్రామీణ ప్రాంతాలలో 18 డెడ్ బాడీ ఫ్రీజర్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ., ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో డెడ్ బాడీ ఫ్రీజర్ల కొరత ఉ ందని, స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ లయన్స్ క్లబ్ అందించిన ఆర్థిక సాయంతో వితరణ చేపట్టినట్లు ఆమె తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో పేదవారికి అందుబాటులో ఉండి, సౌకర్యవంతంగా ఉండి ఇబ్బంది కలగకుండా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర రావు, కొడాలి కిషోర్, యార్లగడ్డ శ్రీనివాసరావు,౹, మనోజ్ తదితరులు ఉన్నారు.

## 100 డయల్ ఫిర్యాదు రాగానే అతి తొందరగా స్పందించాలి.

### జిల్లా అడిషనల్ ఎస్పీ



కామారెడ్డి, సూర్య మెజార్ న్యూస్, జూన్ 29

పోలీసులకు 100 డయల్ ఫిర్యాదు రాగానే అత్యంత ప్రాధాన్యతనిస్తూ అతి తొందరగా స్పందించాలి అని జిల్లా అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి తెలిపారు. వర్టికల్ శిక్షణలో భాగంగా జిల్లా పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్ మరియు పెట్రో కార్ సిబ్బంది శిక్షణ ఇస్తున్న జిల్లా ఎడిషన్ ఎస్పి అడ్మిన్ కే నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ., ఫిర్యాదు రావడంతో క్షణాల్లో స్పందించాల్సిన బాధ్యత బ్లూ కోడ్ మరియు పెట్రో కార్ సిబ్బందిపై ఉందని, వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో దర్యాప్తు చేసి స్టేషన్ అధికారికి పూర్తి నివేదిక అందజేయడం ద్వారా బాధ్యతలకు తగిన న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. తద్వారా ప్రజలకు పోలీసులపై గౌరవం పెరుగుతుందని బ్లూ కోడ్ మరియు పెట్రో కార్ సిబ్బంది తమ పరిధిలోని ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి ఉంటుందని, ఇలా అధికారులకు చేరవేయడం ద్వారానే నేరాల నియంత్రణలో పాటు శాంతి భద్రతలను పరిరక్షించుకోవచ్చని మరియు 100 డయల్ రాగానే వెంటనే స్పందించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ ఇన్స్పెక్టర్ జార్జ్ టౌన్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి బిచ్కుంద ఇన్స్పెక్టర్ నరేష్, పీసీఆర్ ఇన్స్పెక్టర్ మరియు బ్లూ కోల్ట్ మరియు పెట్రోకార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన వారు శేష జీవితాన్ని హాయిగా గడపాలి.

### మండల విద్యాధికారి వెంకటేశం.





ఎల్లారెడ్డి, జూన్ 29, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామ పంచాయతీ లోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడీగా పని చేసిన కానుకంటి రవీందర్ శుక్రవారం పదవి విరమణ పొందిన సందర్భంగా పాఠశాలలో పదవి విరమణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటేశం పాల్గొని కాను కంటి రవీందర్ దంపతులకు శాలువా తో సన్మానం చేసి పుల బొకే ను అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ., ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఎప్పుడో ఒకప్పుడు పదవి విరమణ తప్పదని ఆయన అన్నారు ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి పదవి విరమణ పొందిన కానుకంటి రవీందర్ దంపతులు, తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో పాటు మనుమలు, మనుమరాల్లతో హాయిగా గడపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో, విశ్రాంత ఉపాధ్యాయులు పాండ్రే కాశీరాం, ఉపాధ్యాయులు, గోష్ కే బాలకిషన్. వీరయ్య, రమేష్, ఉపాధ్యాయురాల్లు, విద్యార్థిని విద్యార్థులతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో గుండానమ్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



బిచ్కుంద, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

బిచ్కుంద మండల పరిధిలోని గుండానమ్లి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డివిజనల్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ విక్రమ్ కుమార్ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి పలు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరానికి వచ్చిన ప్రజలకు హెల్త్ చెకప్ , ఈసీజీ షుగర్ టెస్టులు బిపి కంటి పరీక్షలు నిర్వహించి చికిత్సకు తగిన మందులను సైతం ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిచ్కుంద రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కోలవార్ కుమార్ సెట్ డివిజనల్ సభ్యులు ఉండే బసవరాజ్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సభ్యులు ల్యాబ్ టెక్నీషియన్ గోపాల్ డాక్టర్ నర్సింలు ఓం ప్రకాష్ డాక్టర్ శశి గుండె నెమలి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రామ్ రెడ్డి మోహన్ రెడ్డి భీమన్న ఆశా వర్కర్లు పార్వతి ఏఎన్ఎం సుజాత పాల్గొని శిబిరానికి వైద్య చికిత్సల నిమిత్తం వచ్చిన ప్రజలకు స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు.

## సామాన్య ప్రజల గొంతుక రాహుల్ గాంధీ

### ప్రజా సమస్యల వాణి పార్లమెంటులో వినిపించనున్న రాహుల్ గాంధీ

కామారెడ్డి రూరల్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

లోక్సభ ప్రతిపక్ష నేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికవ్వడం పట్ల మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., సామాన్య ప్రజల ప్రయోజనాలు అనగారిన వర్గాల హక్కుల్ని కాపాడేందుకు లోక్సభలో ప్రజా గళాన్ని వినిపించే అవకాశం విపక్ష నేతకు ఎక్కువగా ఉంటుందన్నారు. తెలంగాణలో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అనేక వర్గాలను కలిశారని, వారి సమస్యలపై తన నిర్ణయాన్ని లోక్సభలో గలమెత్తాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అది రాహుల్ గాంధీ వల్లే సాధ్యమని ఆయన కొనియాడారు .భారత రాజ్యాంగ పరిరక్షణకు చొరవ చూపుతున్న యువ నాయకుడు రాహుల్ గాంధీని విపక్ష నేతగా ఎన్నుకున్న ఇండియా కుటమికి ధన్యవాదాలు తెలియజేశారు.



## జర్నలిస్టు పిల్లలకు పాఠశాల ఫీజులో 50% రాయితీ ఇవ్వాలి

### టి యు డబ్ల్యూ జేఎఫ్ జిల్లా నాయకులు

కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

కామారెడ్డి జిల్లాలో పనిచేస్తున్నటువంటి జర్నలిస్టుల పిల్లలకు సంబంధించిన పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజులలో 50% రైతు ఇవ్వాలని శనివారం టీ యు డబ్ల్యూ జె యఫ్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారి రాజుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ., జర్నలిస్టుల పిల్లలు ఉన్నత చదువులు చదవాలంటే ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యాలు 50% పై రాయితీ ఇచ్చేందుకు ఆదేశాలు జారీచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వేణు, ప్రవీణ్ గౌడ్, కృష్ణమాచారి, కృష్ణమూర్తి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆస్పత్రిలో పై కప్పును పరిశీలించిన

### మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి అర్బన్, సూర్య మేజర్ న్యూస్, జూన్ 29

కామారెడ్డి పట్టణంలోని పైకప్పు కూలిపోయే పరిస్థితి ఉండగా గతేడాది వానల కారణంగా నీరు కారుతూ పిఓపి తొలగింది. ఐసీయూ విభాగంలోని సమస్య ఎదురైంది కావున కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి రాగా వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మరియు అధికారులకు చెప్పడం జరిగింది. చుట్టుపక్కల పరిశుభ్రత ఉంచుకోవాలని, వచ్చే పేషెంట్స్ కి ఇబ్బంది కలగకుండా చూడాలని సూపరిండెంట్ కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ ఊర్దొండ వనిత రవి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు గేరిగంటి లక్ష్మీనారాయణ, పాత శివ కృష్ణమూర్తి, అన్వర్ అహ్మద్, రవీందర్ గౌడ్, మహమ్మద్ నలీం, సుతారి రవి, మహేష్, సుగుణ, చాట్ల వంశీ, ఇమ్రాన్ మొయినుద్దీన్ పాల్గొన్నారు.

